# ఆచార్యదేవోభవ!

-సీతాకృష్ణ

సాధారణంగా శంకరానికి ఏఆడది ఒకపట్టాన నచ్చదు, "అందాన్ని" అతను చదివిన ప్రబంధవర్ణనలతో కొలుస్తాడు.

ఆ అమ్మాయి ఈ పైపు నుండి బాగ లేదనో, ఆపైపు బాగలేదనో, కోల ముఖం అనో, అదుగో ఆ ముక్కు చెడ గొట్టిందనో లేకపోతే ప్చ్....అసలుఇది అందమే కాదనటమో పరిపాటి. అతని దృష్టిలో "అందం" అంటేను, అందమ యిన ఆడదిఅంటేను నిర్వచనం ఏమిట న్నది ఎదుటివారికి అంతుబట్టనిరహస్యం

స్త్రీ అందాన్ని అన్వేషించే అతనికి అది ఈ ప్రపంచంలో తను చూడలేని వస్తువేమో అనిపించేది.

శరీరనిర్మాణం, రంగు, ముఖం, ఆక ర్షణ ఏఒక్కదానిలో కొంచెం లోపం కనిపించినా అది ఆ మొత్తం అందాన్ని మైనస్ చేసేస్తుంది.

ఆడదాని హృదయంలాగ.సముద్రపు లోతులాగా శంకరం అందానికి ఒక నిర్ది ష్టమయిన కొలమానం లేదేమో అనిపి స్తుంది. అతని మాటలు విన్నవాళ్ళకు.

శ్రీనాధుడి తర్వాత అందం కోసం ఇంతగా పడిచచ్చింది బహుశాశంకరమే నేమో అనికూడ అనిపిస్తుంది.

అతని ప్రకృతికి ఏదీ అందాన్ని కలి గించలేదంటే, అసలు అతను దేన్నిఅం దంగా భావిస్తున్నాడో అతనికే తెలియదే మో అన్న అనుమానం కూడ వస్తుంది. అటువంటి శంకరానికి అంతంత మాత్రం అందమైనాలేని ఒక "సామాన్య" భార్య గా దొరికింది. అతని టేస్టుని ఎరుగున్న పరిచయస్తులు బహుశా అతని అందానికి "డెఫినిషన్" అతని భార్యనేమొ అనుకు న్నారు. అనుకోవటమే కాదు ముఖాన అడిగారుకూడ.

శంకరం దానికి సమాధానంచెప్పలేదు మౌనాన్ని ప్రదర్శించాడు. అతన్ని ప్రే మించిన ఇద్దరు ముగ్గురమ్మాయిలు కూడ అతనికి తారసపడిఅడిగారు. ఐనా అతను ఆవిషయంలో మవునాన్ని తప్ప మరేమి ప్రదర్శించేవాడు కాదు.

దానికితోడు సోక్రటీసుభార్య "గ్జాన్ తిప్పి" వంటిదే శంకరంభార్య సామాన్య కూడ. శ్రీనాధుడు చనిపోయి శంకరంగా పుట్టాడో లేదో చెప్పలేము కాని, "గ్జాన్

తిప్పి" మాత్రం సోక్రటీసు మరణానంతరం తను బాధించేవారులేకవిలవిలలాడి సహస్ర అంశలతో విస్తరించిన విష్ణుమూర్తి వలె గ్రీకుదేశం నుండి అన్ని వందలసంవత్సరాలు అన్వేషిస్తూ చివరికి శంకరంలో సోక్రటీసుని దర్శించితృప్తి పడింది.

సోక్రటీస్ ఆత్మ శాంతించాలని ప్రార్ధించటం మినహా అదీ-ఇదీ తెలిసినవారు మరేమీ చేయలేకపోయారు.

అంత సౌందర్యోపాసకుడైన శంకరం భార్య "సామాన్య"తో ఇద్దరు పిల్లలను కన్నాడు. వారుకూడ 'కసి నింపుకున్న హృదయాలతో' పుట్టారేమోఅచ్చం భార్యలాగానే వున్నారు. ఏమాత్రం తీసిపోని భార్య ముఖారవిందాలతో పుట్టిన ఆ ఇద్దరిపిల్లల్ని, భార్యను మరింత మౌనంగా భరించటం మొదలుపెట్టాడు.

భార్యను ఆపరేషన్ చేయించుకోమన్నాడు. ససేమిరా ఆవిడ ఆ విషయానికి అంగీకారాన్ని తెలుపలేదు. శంకరంఎవరికీ చెప్పా పెట్టకుండా సంక్రాంతి సెలవులకు మరో ఊరువెళ్ళి ఆపరేషన్ చేయించుకున్నాడు.

అవును శంకరం మాష్టారు ఉద్యోగం వెలగబెడుతున్నాడు. అదొక గ్రామం అవటంవలన, అందునా గ్రామీణ వాతావరణాన్ని పూర్తిగా వంటబట్టించుకున్న గ్రామం అవటం వలన అతనికి కనీసం స్కూలుకు చదువుకుందుకు వచ్చే పిల్లలలోగూడ "అందగత్తెలు"కనిపించే వారుకాదు. అతను సెకండరీగ్రేడు మాష్టరు కావటంవలన పై తరగతులకు వెళ్ళే అవకాశంలేదు. ఎంతసేపు ఆరేడు తరగతుల పిల్లలే ఉండేవాళ్ళు.

వాళ్ళల్లో ఏమంత అందముంటుంది? ఉన్నా ఏమంత తృప్తి కలిగిస్తుంది? అరసికాయ నివేదన మాలిఖ మాలిఖ మాలిఖ" అని భవభూతో మరో కవో ఘోషించినంతా అయింది. "యౌవన మిసిమిగల జవరాలు చిన్ని బాలుని బుగ్గలు నిమిరితే వాడిలో యౌవనవికారం కలుగుతుందా?" అని శ్రీనాధుడు నైషధంలో విలపించినంతా అయింది.

శంకరం దేశంలో సౌందర్యం చచ్చిపోయిందేమో అని నిర్ధారణకు రాలేకపోతున్నాడు. సినిమాతారలు, దేశంలో ఎందరెందరో దొరుకుతున్న అందగత్తెలను చూసి తన ఊహతప్పనుకున్నాడు,

అందమయిన అమ్మాయిల నందరిని దేశంలో ఎందరో మగాళ్ళకి భార్యలుగా చేసిన దేవుని దుర్మార్గానికి తిట్టుకునేవాడు. ఈ విషయంలో శ్రీనాధుడుకూడ దేవుని తిట్టాడు. ఆఖరికి కొడవటిగంటి కుటుంబరావుకూడ తన కథల్లో తిట్టించాడు.

"పోనీ! ఏ అందమైన వ్యభిచారిణి దగ్గరకయినా పోరాదా?" అని శంకరం చాలసార్లనుకున్నాడు. అదెందుకో అంతగా నచ్చలేదు.

విశ్వనాధ పురాణవైన గ్రంధమాలలోని జయద్రధునిలా ఒక అందమైన

ఆమ్మాయిని హాయిగా అనుభవించి ఆ అనుభూతిని నెమరువేసుకుంటూ కత్తితో పొడుచుకు చావాలనుకునేవాడు.

## 2

అలా, నిస్సారంగా గడిచిపోతున్నాయి రోజులు అనుకుంటు కాలం గడుపుతున్న శంకరానికి ఆ విద్యా సంవత్సరంలో ఒక గొప్ప సంఘటన జరిగింది,

పదోతరగతిలో గౌరిచేరింది. గౌరి ఎవర్తో, ఏమిటో అతనికి తెలియదు, ఆ అమ్మాయిమాత్రం చూడటానికి బాగుంది.

మత్తుగా చిలిపిగా కవ్వించే కనులు, గుండ్రని ముఖం, పదహారేళ్ళ వయసులో ఉండే వంపుసొంపులు ప్రతీది ఆమె ఆకర్షణను తెలియచేస్తోంది.

గౌరిని మొదటగాఅతను ఆమె పుస్తకాలు పట్టుకొని బడిలోకి వెంటరాతున్న సమయంలో స్కూలు వరండాలో నించొని చూశాడు. క్రొత్తగా చేరిందికా మోసనుకున్నాడు.

అమెగురించి తెలుసుకోవాలనే ఉబలాటం ఎక్కువయింది. ప్రక్కనున్న కో-టీచర్‌ని అడిగాడు. అతను కొంచెం ఇబ్బందికరంగా ముఖాన్ని మార్చుకొని "క్రొత్తగా చేరిందిలే. టెన్త్‌క్లాస్"అని చెప్పి వెళ్ళిపోయాడు.

కొన్నిరోజులు గడిచాయి. ఆమెను గురించిన మరికొన్ని విషయాలు తెలిశాయి. గౌరి ఒక లంబాడీపిల్ల అని. ఆమె ఏదో ఊరినుండి వచ్చిందని తెలుసుకున్నాడు.

ఒకనాడు ఆ అమ్మాయిని దగ్గరగా చూశాడు. "గార" ఇంకా పట్టటానికి చోటులేక ఆగిపోయినట్లుగా ఉన్నాయి దంతాలు. నోరు తెరవకుండాఉంటే "అందగత్తె" అనిపించింది. లంబాడీ పిల్లల్లో అంత అందమయిన వాళ్ళుంటారని అతనికి గౌరిని చూసేదాకా తెలియలేదు.

పెదాలపై చెరగచిరునవ్వు, నవ్వినప్పుడు సొట్టలుపడే బుగ్గలు, కుడిబుగ్గపై పెసరగింజంత పుట్టుమచ్చ, దబ్బపండు శరీరఛాయ, నడుస్తున్నప్పుడు ఎగసిపెగసిపడే పక్షోజాలు ఆమెలోని యౌవన సంపద ప్రతి అణువులోను ప్రతిబింబిస్తున్నది. కానీ, నోరు తెరచి మాట్లాడితే పళ్ళకున్న గార అసహ్యాన్ని కలిగిస్తోంది.

ఐనా, శంకరం సర్దుకున్నాడు. అందానికి ఆమాత్రం లోటుఎక్కడో అక్కడ ఒకచోట ఉండక తప్పదేమో అనే నిర్ణయానికి వచ్చాడు.

ఏదో ఒక సమయంలో గౌరిని చూడటం తటస్థించేది. చూసినప్పుడల్లా గౌరి నవ్వుతుండేది. ఆ నవ్వుచూచి శంకరం ఆమెమీద ఒక అప్యాయతను పెంచుకున్నాడు. అది మోహమో, కామమో, వ్యామోహమో అతనికే తెలియలేదు.

రోజులు గడుస్తున్నాయి.

ఆ రోజు కారోజు ఆమె "చరిత్ర" గురించి కథలు బయలుదేరాయి. ఆ స్కూల్లో అటెండరు నుండి అందరి

కసులు గౌరి మీదే. స్కూల్లో క్లర్కు కుర్రాడవటంతోనో, లేక శంకరం ఆలోచనలు తనకు దగ్గరగా ఉన్నాయనో శంకరంతో దాపరికం లేకుండా మాట్లాడే వాడు. అప్పుడప్పుడు గౌరిని గురించిన సమాచారాన్ని అతనే అందించేవాడు.

"మాస్టారూ! గౌరి నిన్న ఎవరితోనో వెళ్ళిందట."

"గౌరి కారెక్టరు అంతమంచిది కాదట."

"రోజూ! ఆమెకు ప్రేమలేఖలు బండబూతులతో వస్తున్నాయట!"

"దాని కోసం ఎవరో ఒకరు బడి వదిలే సమయానికి వస్తున్నారట."

"ఈ రకంగా అతను గౌరి చరిత్రను చెబుతూంటే శంకరానికి మనసు అదోలా అయింది. నిండా పదహారు పదిహేడేళ్ళు లేని కన్నెపిల్ల ఇంత దారుణంగా పతనమై పోయిందా అని ఆశ్చర్యపోయాడు.

ఒకసారి పరీక్షల్లో ఆమె ఉన్న రూమ్‌లో శంకరాన్ని వాచర్‌గా వేశారు.

గుమ్మంలో అడుగుపెడుతూనే ఆమె అతని వంక చూసి నవ్వింది. ఆ అమ్మాయి గుమ్మానికి ఎదురుగా కూర్చుంది.

"మీరొస్తారని నాకు తెలుసు"అన్నరు పేపరందుకుంటూ అన్నది.

శంకరం చిత్రంగా ఆమెవంక చూశాడు. కానీ, మాట్లాడలేదు. ఫస్టు బెల్ మ్రోగటంతో క్వశ్చన్ పేపరు గూడ ఇచ్చేశాడు.

గౌరి పరీక్ష వ్రాయకుండా, ప్రెస్ చివరి భాగాన్ని గడ్డానికానించుకొని తదేకంగా శంకరం వంక చూడసాగింది. అది గమనించిన శంకరంలో తడబాటు కలిగింది. ఆమె అతనివంక చూడటం, నవ్వటం, కనులార్పటం వంటి వింత చేష్టలు చేయసాగింది.

శంకరానికి ఆమెలో నెరజాణతనం ఉందనిపించింది. కవ్వించే గుణం ఉంగనిపించింది. అరగంట గడిచినా పేపరు వ్రాయటం మొదలుపెట్టలేదు.

రెండు మూడుసార్లు లేచినుంచొని ఏవో ప్రశ్నలు అర్థంకాలేదని అడిగింది. ఆ అడగటంకూడ చాల గోముగా అడిగింది. చెప్పాడు శంకరం.

రెం డుగంటలయిపోయింది. అందరూ పేపర్లిచ్చి వెళ్ళిపోసాగారు, కుర్చీలో కూర్చొని గౌరి అందాన్ని పరిశీలించసాగాడు. ప్రక్కరూమ్‌లో కో టీచర్- మొదటిరోజున ముఖం మాడ్చుకున్నవాడు- ఉన్నాడు.

గౌరి తలపైకెత్తి "ఏమిటలా తినేసేలా చూస్తారు" అంది.

"మనుషులను తింటారుగూడానా?" అన్నాడు.

"మీలాంటివారు తింటారు."

"ఎందుకు తినటం"

"గొప్ప! తెలియనట్లు" అని బల్ల మీద నుండి లేచి దగ్గరకు వచ్చి "ఇదేమిటో చెప్పరూ" అంది.

శంకరానికి కొంచెం తడబాటు కలిగింది. ప్రక్కరూమ్ లో టీచరుకు ఈ

రూమ్‌కి తను వచ్చాడని గుర్తుగా ఉండి ఉండవచ్చు. అప్పుడప్పుడు వచ్చి చూసి పోతున్నాడు. ఇప్పుడెక్కడ వస్తాడో అని కంగారు.

"తెలిస్తే వ్రాయి నాకు తెలియదు" అన్నాడతను.

"అంతేలెండి! ఏమ్మా! చెవితే అరిగిపోతారా?" అని పరికొంచెం ముందుకు జరిగింది.

"ముందు నువ్వెళ్ళి కూర్చో"-అన్నాడతను.

గౌరి వెళ్ళి కూర్చుందో లేదో ప్రక్క రూమ్‌లో టీచర్ వచ్చాడు.

"ఏం నువ్వొక్క-దానివి మిగిలావు, ఇంకా అవలేదా" అన్నాడు.

ఆమె సమాధానం చెప్పకుండా నవ్వింది.

"నీదెవసం. తొందరగా వ్రాయి." తిరిగి అతనే అన్నాడు.

శంకరం ఆశ్చర్యపోయాడు.

"ఏమండీ బాగాచదువుతుందా?"శంకరం అడిగాడతన్ని.

"దాన్దెవసం! దానికి చదువేమిటి?" అన్నాడు.

"స్టూడెంట్‌ను పట్టుకొని "దానిదెవసం" అనటం అతనికి ఊతపదమని తెలిసినా అంత అందమైన గౌరీను అలాఅనటం శంకరానికి నచ్చలేదు.

మరోసారి గౌరిని హెచ్చరించివెళ్ళి పోయాడాయన.

గౌరి ఒక నిమిషం ఏదో వ్రాస్తున్నట్లు కెలికింది.

శంకరం ఆమెను గురించిన బయోడేటా అడిగాడు. గౌరి తన వివరాలు చెప్పింది.

"ఎందుకు నన్ను చూసిన ప్రతిసారి అలా నవ్వుతావు?" ప్రశ్నించాడు శంకరం,

"ఏం నవ్వకూడదా?"ఎదురుప్రశ్నించినది గౌరి.

"నేనే వస్తానని నీకెలా తెలుసు?"

"తెలుసు అంతే"

"నీకేమైనా దివ్యదృష్టివుందా?"

నవ్వింది.

"ఉంది. మీకు నేనంటే ప్రత్యేకమైన ఇష్టమనికూడా తెలుసు."

శంకరం ఆశ్చర్యముగా ఆమెవంక చూశాడు

"నువ్వంటే ప్రత్యేకం ఏంలేదే?"

"అంటే ఇష్టం ఉందన్నమాట, ఔనా?"

"..........."

"మీరబద్ధం చెప్పినా మీకళ్ళు అబద్ధం చెప్పవు,"

అతను మాట్లాడలేదు.

"అందుకే మీరంటే ఇష్టం."

"ఎందుకు?"

"నేనంటే మీకు ప్రత్యేక యిష్టం గనుక."

"సరే వ్రాయి."

"మీరు చెప్పందే నేవ్రాయను."

"నాకు రాదు.

"వచ్చు. నామీద ప్రత్యేకం ప్రేమ ఉన్నమనిషి ఇలానే వుంటారు

గావున్న."

శంకరానికి అయోమయంగా ఉంది. గౌరి నెఱజాణ అని మరోసారి అనుకున్నాడు. నెఱజాణ అనుకున్నాడు కానీ ఇంత గుండెలు తీసిన బంటులా మాట్లాడాతుందనిఅనుకోలేదు.

"నీ అభిప్రాయాన్ని నా అభిప్రాయముగా చెబుతున్నావు."

"కాదని గుండెమీద చెయ్యి వేసుకొని చెప్పండి."

శంకరం ప్రతిగా చెప్పలేదు. "నీ గుండెమీద చెయ్యి వేసుకొని చెప్పనా" అనిమాత్రం అనుకున్నాడు,

పరీక్షహాలులో ఆన్సర్లు చెప్పకూడదనివున్నా అతను గౌరికి అన్సర్ లు చెప్పాడు.

అన్నీ వ్రాసుకొని"యిప్పుడు నచ్చారు" ముసిముసిగా నవ్వుతూ అంది గౌరి.

ఆమెలో ఏదో ఆకర్షణ ఉందనిపించిందతనికి నవ్వినప్పుడు.

సొట్టలు పడుతున్న బుగ్గలు ఆమె యౌవనాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఆమెలో వేసుకున్న పూసల పేరుతో రొమ్ము మధ్య ఖాళీని పూరిస్తున్నట్లున్నది.

ఆ వయసుకు ఆమెకు అమరిన అవయవాల బింకం "వత్తుకొని వచ్చు కచ కుచోద్వృత్తి చూచి తరుణి తను మధ్య మెచటికొ తరలిపోయె" అన్న ఒకకవి రసికుని పద్యం గుర్తుకుతెస్తోంది చక్కటి చనుకట్టున్న స్త్రీ అనిపించింది. ఆ పదహారేళ్ళ పిల్ల అపరంజి బొమ్మలా కనిపించిందతనికి.

చివరి బెల్ కొట్టడంతో పేపరిచ్చి గౌరి వెళ్ళిపోయింది.

శంకరం ఆమె గురించి ఆలోచిస్తూ లేచాడు.

## 3

ఎకడమిక్ ఇయర్ పూర్తికావచ్చింది ఈలోగా గౌరి రెండు మూడుసార్లు తప్పించి శంకరంతో మాట్లాడలేదు. శంకరం మాత్రం చలం లా గా ను, కొడవటిగంటి కుటుంబరావు లాగాను ఆలోచించ సాగాడు.

స్కూల్లో అందరి కళ్ళు ఆకలి చూపులతో ఆమెను చుట్టుముట్టుతూనేవున్నాయి ఆఖరికి విద్యార్థులో కూడా ఆ రకం స్పృష్టి జనించింది. మన్మధుడు ఒక్కసారిగా అందరి హృదయాల్లోను జన్మించాడా అనిపించింది. అందానికి అది ఆకర్షణ శక్తో, లేక మోహానికి నిదర్శనమయిన ఉదాహరణో శంకరానికి అర్థం కాలేదు.

గౌరి గురించి వినగూడని ఎన్నో విషయాలు కథలుగా వింటూనే ఉన్నాడు ఐన అతనికి గౌరిమీద ఆకర్షణ తగ్గలేదు

మరో రెండు రోజుల్లో పబ్లిక్ పరీక్షకు వెళ్ళే వాళ్ళకి ప్రిపరేషన్ హాలిడేస్ ఇస్తున్నట్లు హెచ్.ఎమ్. ఎసెంబ్లీలో ఎనౌన్సు చేశారు.

ఆ రోజు శంకరం స్టాఫ్ రూమ్‌లో ఒక్కడే ఉన్నాడు. గౌరి వచ్చింది.

"ఏమిటి వచ్చావు ?"

"చూడాలనిపించింది వచ్చాను, ఏం రాకూడదా" తడుముకోకుండా సమాధానం చెబుతూనే ఎదురు ప్రశ్నించింది.

శంకరం నవ్వాడు.

"ఎందుకు నవ్వుతారు?"

"ఏం లేదు"

"ఉషకి మీరంటే చాలా ఇష్టం తెలుసా?"

"తెలియదు" శంకరం సమాధానం చెప్పాడు.

"ఉష తెలియదా?" కనులు గుండ్రముగా తిప్పుతూ ఆశ్చర్యంగా అంది.

"ఉష తెలుసు. కానీ నేనంటే ఇష్టమని తెలియదు"

ఉష పదవ తరగతి చదువుతున్న అందమయిన మంచి అమ్మాయి. కొంచెం చామనచాయ రంగుమూలాన గౌరిని మించలేకపోయింది. అయినా గుణములో గౌరికన్నా వెయ్యిరెట్లు మిన్న. ఆమెను వరించేవాడు ఎంత అదృష్టవంతుడోనని శంకరం ఆమెనుచూస్తున్న ప్రతిసారి అనుకుంటాడు. ఉష కన్నులలో కనిపించే నవ్వులో గౌరి చెప్పిన విషయాన్ని శంకరం ఎప్పుడో గ్రహించాడు.

"నీతో చెప్పిందా?"

"ఔను"అని అతన్నే చూడసాగింది

"ఎందుకలా చూస్తావు?"

"మీలో ఏంచూసి తను అంత ఇష్టపడుతోందనే విషయం ఆలోచిస్తున్నాను."

"ఏదో చూస్తేగానీ ఇష్టపడ కూడదా ఏమిటి?"

"ఔను"

"నీకు కనిపించనిది ఆమెకుకనిపించవచ్చుగా"

"అందుకే చెప్పాను ..." అని చెప్పటం మధ్యలో ఆపింది.

"ఏం చెప్పావు?" అడగకూడదనుకుంటూనే అడిగాడు.

"అంత ఇష్టమయితే పెళ్ళి చేసుకోగూడదా అని"

శంకరం ఆశ్చర్యపోయాడు.

ఆడపిల్లలు మాష్టర్ల గురించి ఈ రకంగా కూడ మాట్లాడుకుంటారాని అతను పూహించలేదు.

"ఏమన్నది ?"

"ఛీ, మాష్టారిని పెళ్ళి చేసుకుంటారా అంది. మీరు మాష్టారు కాకుంటే చేసుకొనేదేమో"

శంకర మాట్లాడలేదు.

"మీరు కవితలు వ్రాస్తారటగదా"

"ఎవరు చెప్పారు"

"ఎవరో చెప్పారు! మీగుర్తుగానాకో కవిత రాసివ్వకూడదూ?"

"యెందుకు రాయాలి?"

"మీ గుర్తుగా అంటున్నానుగా!"

"మరినీగుర్తుగా నాకేమిస్తావు?"

కనులకు ముళ్లున్నట్లుగా గుచ్చుతూ చూసింది.

"యేం కావాలో అడగండి"

నాకేంకావాలో నీకు తెలీదా? అయినా నువ్వేమిస్తావో ఇవ్వాలిగాని. అడిగాకా ఏమిటి ఇచ్చేది?"

"నేనడగలేదూ?"

శంకరం మాట్లాడలేదు.

"ఏమిసాబ్ చెప్పమంటారా?" శంకరం కమలలోకి చూస్తూ అన్నది.

చెప్పమన్నట్లు చూశాడు.

"నన్నుతప్ప దేన్నయినా ఇస్తాను" శంకరాన్ని మరింత చురుకుగా చూస్తూ అన్నది.

శంకరం ఖంగుతిన్నాడు. మనసులో ఒకవేళఆమెతోఅనుభవంకావాలి.అనిమన మనసు అంతరాంతరాలలో వున్నా ఇంత స్పష్టంగా ఆమె ముఖాముఖి ఈ ప్రస్తావన తెస్తుందని ఆతను భావించలేదు.

"ఇంక నువ్విచ్చేదేమిటి? నేతీసుకునేదేమిటి?" కావాలనే అన్నాడతను.

"నాకు తెలుసు మీరిలా అంటారని"

"నీముఖం, నాకు పెళ్ళయి ఇద్దరు పిల్లలు గూడ, తెలుసా?"

"తెలుసు నన్ను తీసుకోవటానికి, పెళ్ళాం పిల్లలు అడ్డు వస్తారా?"

"గౌరీ!"

"అవున్సార్! నన్ను నా భర్తకు మాత్రమే ఇస్తాను. ఇంకేదయినా సరే మీకిస్తాను" అన్నది గౌరి నేల చూపులు చూస్తూ.

అతిపవిత్రురాలుగా చెబుతున్న ఆమె మగువవిస్తున్న శంకరానికి ఆమెమాటలు విచిత్రమనిపించాయి. తన నిజాయితీని ఎంతగా చిత్రించుకుంటున్నదో అనిపించింది. నేలచూపుల చూపి చెప్పటం ఎందుకో అనిపించింది.

పతివ్రతలుగూడ అంత నిశ్చయంగా చెప్పలేని ఆమెమాట అతనికి కళ్ళుతిరిగినట్లయింది.

బెల్ మ్రోగింది. గౌరీ వెళ్ళిపోయింది.

శంకరానికి చిత్రమనిపించింది. సంవత్సరంగా తను ఆమెగురించి స్టాఫ్‌లో విన్నవిషయాలు, క్లర్కు చెప్పిన విషయాలు-ఆమెమాటముందు స్వయం అసత్యాలుగా తోచాయి. "బలాదూర్" అన్నట్లుగామాట్లాడిన ఆమె జాణతనం- నెరజాణతనం అతన్ని ఆలోచనలో ముంచాయి.

గౌరి "తనను తనభర్తకే ఇచ్చుకుంటాను"- అనిచెప్పిన విషయము కంటే అతన్ని బాధించిన విషయము "నన్నుతప్పదేన్నయినా ఇస్తాను" అన్నది.

తను గౌరిని వాంఛిస్తున్నాడా?

అటువంటిది భార్యఅయితే బాగుండన్న ఆలోచనతప్పించి, అతనికి ఆమెననుభవించాలన్న కోరిక ఏమూలాలేదు.

'ఉష'నుచూసికూడ అదేఅనుకున్నాడు అంతేగాని వాళ్ళఅందరితోటి అనుభవించాలనిఅనుకోలేదు. అన్నభావము అతనికుంది.

ఆమె అడిగినట్లుగా కవిత వ్రాసి, ఆమెను పిలిపించి ఇచ్చాడు.

"అందమయిన చిరునవ్వు
ముఖానికి మాత్రమే అలంకారం
అందమయిన హృదయం
ప్రేమనిండిన మనసుకాకారం
ఇవిరెండూనిండిన మనిషి
ఈజగతి తానై ఏలుతుంది

మధురిమలను తవివితీర్చా పంచు తుంచి

అవి ఒకరికే స్వంతం కావాలి!

ఆసాంతము అమృతము చిందాలి!!

ఆమె చదువుకుని వచ్చింది.

"బాగుంది" ముక్తసరిగా అనేసివెళ్ళి పోయింది

తరువాత మరో పదిహేను రోజులకు అపరిచితమయిన దస్తూరితో వచ్చిన ఉత్తరంచూసి శంకరం ఎవరు వ్రాసిందా అని ఆశ్చర్యంతో సంతకము చేశాడు,

"మీ శ్రేయోభిలాషి గౌరి" ఆత్రంగా చదవసాగాడు.

"ప్రియమయిన మాస్టారికి అశీర్వదించి వ్రాయనది" చదివి ఆగి నవ్వుకున్నాడు.

"మీరంటే నాకుచాల యిష్టం. మీరు వ్రాసినకవితను ఉదహరిస్తే మననం చేసుకుంటాను, మీకు నాశరీరాన్ని ఎంతో ప్రేమతో అర్పించుకోవాలనే తపన నా కుండేది- అందుకే ఉష మీద పెట్టి అన్నాను-

కానీ మాస్టారూ! అన్నమాచార్యులు తమసంకీర్తనలు వ్రాస్తూ, పాడుతూ" నాఎంగిలి నోటితో నిన్ను ఎలా కీర్తించను- అన్నాడుఅనీ కీర్తించాడు- అతను మహానుభావుడు కీర్తింపబడిన వాడు మరీ మహానుభావుడుకనుకనన్నునాభర్తకేఇచ్చుకుంటానుఅనిమీతో చెప్పింది నన్నునేను కంట్రోలు చేసుకోవటానికిఅన్నమాటే-

నేనుఅపవిత్తను మాస్టారు! నాగురించి మీరు ఈసంవత్సరం ఎన్నో విన్నారు అవన్నీనిజాలే అన్నమాచార్యులు ఎంగిలినోటితో కీర్తించినా నా ఎంగిలి శరీరాన్ని గురుదేవులయిన మీకు సమర్పించలేకపోయాను, క్లర్క్ తో మీరు నా గురించి పధహారేళ్ళవయసులో ఉండవలసిన కన్నెపిల్ల అన్నారనీ చెప్పేవారు,

క్లర్క్ శివప్రసాద్ తో నేను ఎక్కువగా మాట్లాడేదాన్నని మీకు తెలుసు. అతను ఎన్నోరకాలుగా అచరించి బెదిరించి నన్ను ఏవేవో అడిగేవాడు. క్షమించండి అవన్నీ అనవసరం

నా శరీరం అపవిత్రమైనా నా మనస్సు పవిత్రం మాసారూ ఎప్పటికీ నా మనసు మూలల్లో భద్రంగా మిమ్ములను ప్రతిష్ఠించుకొని పూజించుకుంటాను. నాలాంటిది మనసుపడ్డ మగవాడి పాదాలను కన్నీటితో కడగాలనుకుంటుంది గాని, కలుషితమయిన తన శరీరాన్ని సమర్పించుకోవాలనుకోదు.

నే పెరిగిన వాతావరణం, వయసు వ్యామోహం నన్నిలా పతితను చేసింది. ఇప్పుడు నేను రోగాల పుట్టను! ఈ రోగాలను మీకంటించలేక అలా అన్నాను! మాసారూ నన్ను క్షమించగలరా?"

శంకరం కంటినుండి రెండు వేడి బొట్లు జారి ఆ ఉత్తరంలో "గౌరి "అన్న అక్షరాలమీద పడ్డాయి.

గౌరి పవిత్రమయిందన్నట్లు ఆ అక్షరాలు చెరిగిపోయాయి.

★